ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -326 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 1 మార్చి 2025



# స్వర్ణాంధ్ర కు శ్రీకారం



**తొలిసారిగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల**

2లో

- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,
- వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
- ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
- గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా

## రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
- నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు
- పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు




## రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం

- రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చన్నాయుడు



2లో

## సజ్జల స్క్రిప్ట్ ప్రకారమే



2లో

పోసాని రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు!

పవన్ కల్యాణ్, లోకేశ్ కుటుంబ సభ్యులను దూషించినట్లు వాంగ్మూలం!

పవన్ కల్యాణ్ అభిమానులను రెచ్చగొట్టే ఉద్దేశంతో మాట్లాడినట్లు అంగీకారం!

పోసాని చెప్పిన అంశాలతో రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించిన పోలీసులు

# ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం

## ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

**ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్... మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!**

**అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం**

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:** రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా



స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. మిగతాది 2లో...

## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు




**అధిక ఆదాయ దేశంగా మారాలంటే వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలన్న ప్రపంచ బ్యాంకు**

**ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమన్న ప్రపంచ బ్యాంకు**

**ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలన్న ప్రపంచ బ్యాంకు**

**ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:** 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే 7.8 శాతం వృద్ధి రేటు సాధించాలని ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన 'ఇండియా కంట్రీ మెమోరాండం' నివేదికలో పేర్కొంది. మిగతాది 2లో...



2లో

## బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదు

సీఎంని, ఆయన కొడుకుని పొగుడుకోవడమే కనిపించింది: బడ్జెట్ పై బొత్స విమర్శలు

బడ్జెట్ నిరాశకు గురిచేసిందన్న బొత్స

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం గురించి ఊసే లేదని విమర్శ

ఇది ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్ అని వ్యాఖ్య

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేలా బడ్జెట్

**అన్ని రంగాలకు సమతూకంలో కేటాయింపులు**

**ప్రణాళికా బద్ధంగా రూపొందించన పద్దులు**

**చంద్రబాబు అనుభవంతో వేగంగా అభివృద్ధి**



**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేందుకు బడ్జెట్ ఎంతగానో తోడ్పడుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్ ఉంది.. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమ శిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది అని పేర్కొన్నారు. ఇక, మూలధన వ్యయాన్ని 40,636 కోట్ల రూపాయలకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. మిగతాది 2లో...

## కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం

**: సీఎం చంద్రబాబు**

ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల

అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు

గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్



2లో

# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:**
రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్‌ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.



అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2కే కిలో బియ్యం పథకం గురించి కూడా పయ్యావుల బడ్జెట్‌లో ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ. 2కే కిలో బియ్యం పథకం ప్రారంభిం చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే జాతీయ స్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఇకపోతే బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు, గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయింపులు చేశారు.

# రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఇందులో రైతులకు శుభవార్త చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అనుసం ధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని.. అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యంత్రాల రాయితీ, డ్రోన్ల రాయితీకి సంబంధించి భారీగా కేటాయింపులు జరిపారు. ఈ కేటాయింపుల వల్ల రైతులకు భారీగా మేలు చేకూరనుంది.వ్యవసాయ బడ్జెట్లో గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలను ప్రభుత్వం పేర్కొంది.ఎరువుల స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు,ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ.61 కోట్లు,వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు, 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. అలాగే డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు,875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు. రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు., అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు., ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు., వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు., ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు., పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు,సహకారశాఖకు రూ.239.85 కోట్లు.పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు.,మత్స్య రంగానికి రూ. 540.9 కోట్లు కేటాయించారు. వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు.ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే.. శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ను ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టారు.. ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టాం.. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం పై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్నారు.. వ్యవసాయం ప్రాథమిక రంగంగా గుర్తింపు ఉంది.. రాష్ట్రంలో భూమి కలిగిన వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వనున్నట్టు వెల్లడించారు.. ఇక, శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ 2025-26 ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు..

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)



బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు

## బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదు

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:**
ఏపీ ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పెదవి విరిచారు. ఈ బడ్జెట్ లో ఏ రంగానికీ న్యాయం జరగలేదని విమర్శించారు. బడ్జెట్ తనను తీవ్ర నిరాశకు గురి చేసిందని చెప్పారు. బడ్జెట్ మొత్తం ఆత్మస్తుతి, పరనిందలా కొనసాగిందని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం... ముఖ్యమంత్రిని, ఆయన కుమారుడిని పొగుడుకోవడమే కనిపించిందని అన్నారు. ఇలాంటి సంప్రదాయం దురదృష్టకరమని చెప్పారు.
18 నుంచి 50 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1,500 ఇస్తామని చెప్పారని... బడ్జెట్ లో ఆ ఊసే లేదని బొత్స విమర్శించారు. 52 లక్షల మంది రైతులకు రైతు భరోసా రూ. 20 వేలు ఇచ్చేందుకు రూ. 12 వేల కోట్లు కావాల్సి ఉంటుందని... బడ్జెట్ లో అరకొరగా నిధులు కేటాయించారని దుయ్యబట్టారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని చెప్పారు. వైసీపీ హయాంలో రూ. 3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్ లో కేవలం రూ. 300 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఇది ప్రజలకు న్యాయం చేసే బడ్జెట్ కాదని అన్నారు.

## ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం

(మొదటి పేజీ తరువాయి)

సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు.
పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు.
దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ వృద్ధి రేటు 7.8 శాతం చేరుకోవాలంటే దేశీయ స్థూల జాతీయ ఆదాయం ప్రస్తుతం ఉన్న దాంతో పోలిస్తే సుమారు ఎనిమిది రెట్లు పెరగాలని తెలిపింది. ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడింది. ఇందుకోసం ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలని పేర్కొంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సగటు వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలని పేర్కొంది. వేగవంతమైన సంస్కరణల ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపింది. 2000-2024 మధ్య కాలంలో భారత్ వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా ఉందని వెల్లడించింది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారడానికి ఇటీవలి కాలంలో భారత్ అనేక నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టిందని తెలిపింది. వీటిలో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పన, మానవ మూలధనాన్ని మెరుగుపరచడం, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి సంస్కరణలు చేపట్టిందని వెల్లడించింది.

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేలా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి)గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బ్జడెట్ ఉందని ఆయన అభివర్ణించారు. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బ్జడెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బ్జడెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బ్జడెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు.

## సజ్జల స్క్రిప్ట్ ప్రకారమే

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:**
ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగు చూశాయి. పోసానిని పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆయనకు కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీని విధించింది. పోసాని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పలు కీలక విషయాలను వెల్లడించారు. గత ఏడాది కులాలు, వర్గాలపై తాను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసినట్లు ఆయన పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా సమాచారం.పవన్ కల్యాణ్, లోకేశ్ కుటుంబ సభ్యులను దూషించానని, తాను చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని చెప్పినట్లుగా సమాచారం. సజ్జల రామకృష్ణారెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ మేరకు తాను విమర్శలు చేశానని, జనసేనాని అభిమానులను రెచ్చగొట్టే ఉద్దేశంతో మాట్లాడినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పినట్లుగా తెలుస్తోంది.తాను మాట్లాడిన అంశాలకు సంబంధించిన వీడియోలను సజ్జల తనయుడు భార్గవరెడ్డి సామాజిక మాధ్యమంలో వైరల్ చేసేవాడని చెప్పారని తెలుస్తోంది. పోసాని కృష్ణమురళి చెప్పిన అంశాలతో రిమాండ్ రిపోర్టును పోలీసులు రైల్వేకోడూరు కోర్టుకు సమర్పించారు.

## కలర్ ఎక్కువ ..కంటెంట్ తక్కువ

### బడ్జెట్ తీరుపై మాజీమంత్రి బుగ్గన విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి28(ఆర్ఎన్ఎ): ఏపీ బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ అని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సెటైర్లు వేశారు. అప్పుల లెక్కలపై మీరు కరెక్టా.. కాగ్ కరెక్టా? కూటమి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుగ్గన మీడియాతో మాట్లాడారు. అప్పుల లెక్కలపై కూటమి సర్కార్ చేస్తున్న సర్కస్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. కూటమి సర్కార్ బ్జడెట్‌ను మసిపూసి మారేడుకాయ చేసింది. బ్జడెట్‌లో అప్పుల లెక్కలు మాయం చేశారు. 9నెలల్లోనే రికార్డ్ స్థాయిలో లక్షా 30వేల కోట్లకుపైగా అప్పులు ఉన్నాయని ఆరోపించారు.

# మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్

- మైనారిటీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు
- మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం
- గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 1058 కోట్లు అదనం
- సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి
- గత ప్రభుత్వంలో మైనారిటీలకు అడుగడుగునా మోసమే
- 2025-2026 వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు
- సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు



**అమరావతి ఫిబ్రవరి 28( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ 2025-2026 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి అప్పటి ప్రభుత్వం సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం తో మైనార్టీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తున్నదని అన్నారు.

### అదనంగా రూ.1058 కోట్లు

మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని,2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 2512 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024-2025 బడ్జెట్ లో మైనారిటీ సబ్ ప్లాన్ అమలుకు రూ. 1568 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ. 944 కోట్లు బడ్జెట్ కేటాయించడం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు.

### నిలిపివేసిన పథకాల పునరుద్ధరణ

2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంకు రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని పేర్కొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రస్తుత బడ్జెట్లో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 173.57 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎండిఎఫ్ కు రూ. 229 కోట్లు, డాక్టర్ ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ. 20 కోట్లు,రూ. 90 కోట్లు ను ఇమాములు, మౌజనులకు వేతనాలకు, హజ్ యాత్రికుల కు రూ. 14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.10.80 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే క్రైస్తవ మైనారిటీల ఉపాధి ఆర్థిక చేయూత కోసం రూ. 20 కోట్లు,రూ. 30.49 కోట్లు పాస్టర్లకు కేటాయించడం జరిగిందన్నారు. జెరూసలేం యాత్రికులకు రాయితీ కోసం రూ. 1.50 కోట్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి రూ. 1.50 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎంటిఎఫ్ కు రూ. 12 కోట్లు మొత్తాన్ని ప్రధానంగా కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న హజ్ భవనాల పూర్తి, మసీదులు,ఈద్గాలు, శాదిఖానాలు, చర్చిలు తదితర వాటికి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ది

మైనారిటీ సబ్ ప్లాన్ అమలు ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం 2024-205 ఆర్థిక సంవత్సరంలో రూ. 2808.75 కోట్లు బడ్జెట్లో కేటాయించగా, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 112.70 కోట్లు కేటాయించి మొత్తం రూ. 2921.98 కోట్లు మొత్తంతో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 2512.98 కోట్లు, మైనార్టీ సంక్షేమ విభాగం ద్వారా రూ. 2921.45 కోట్లు, మొత్తం రూ. 5434.43 కోట్లు బడ్జెట్ తో 2025-2026 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనార్టీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## ఘనంగా గాడిచర్ల హరి సర్వోత్తమరావు వర్ధంతి వేడుకలు..



వెలుగోడు ఫిబ్రవరి 28 రిపబ్లిక్ న్యూస్ గ్రంధాలయ శాఖలో శుక్రవారం నాడు గ్రంథాలయ పితామహుడు, ఆంధ్ర తిలక్ గాడిచర్ల హరి సర్వోత్తమరావు 66వ వర్ధంతి వేడుకలను శుక్రవారం గ్రంథాలయ అధికారి సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హరి సర్వోత్తమరావు విగ్రహానికి మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు రఘు రాముడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రంథాలయ అభివృద్ధికి విద్యాభివృద్ధి ఆయన చేసిన సేవలు మరవ రానివి అన్నారు .ఈ కార్యక్రమంలో మెడికల్ స్టోర్ రాము ,నాగేశ్వరరావు, శివుడు, షాలు భాష ,నాగేంద్ర గ్రంధాలయ పాటకులు పాల్గొన్నారు.

## ఘనంగా థెరిసా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు .



వెలుగోడు ఫిబ్రవరి 28 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు పట్టణ తెరిసా పాఠశాలలోశుక్రవారంనాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో హెడ్మాస్టర్ అత్తావుల్లా సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సివి రామన్ యొక్క జీవిత చరిత్ర, ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త అని, 1930 డిసెంబర్ లో ఆయనకు నోబెల్ బహుమతి వచ్చిందన్నారు. 1954లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారంతో సత్కరించిందన్నారు. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నారన్నారు. ఆ పరిశోధన ఫలితాన్ని ధృవపరచిన రోజును ఫిబ్రవరి 28 నీ జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో సత్కరించిందన్నారు. రామన్ ఎఫెక్ట్ పరిశోధనలో 200 రూపాయలు కూడా విలువ చేయని పరికరాలతో అభివృద్ధి చేశారన్న విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని, ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ సివి రామన్ ను అభినందించారని అన్నారు. విద్యార్థులు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో అద్భుతాలు సృష్టించాలని కోరారు . సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ ,విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలు పలువురుని ఆకట్టుకున్నాయి. సివి రామన్ గురించి అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థినీ , విద్యార్థులు చక్కగా సమాధానం ఇవ్వడంతో వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు, ఉపాధ్యాయులు విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

### మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుంది.

**వెలుగోడు ఫిబ్రవరి 28 రిపబ్లిక్ న్యూస్.** వెలుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, సయ్యద్ మొయినుద్దీన్, లిటిల్ ఏంజెల్ స్కూల్ అధినేత డాక్టర్ ఎం.ఎఫ్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి, ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటం కు పూలమాలవేసి నివాళు లర్పించారు. మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు.శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ కనుగుని భౌతిక శాస్త్రంలో ప్రతిష్టాత్మకమైన నోబెల్



బహుమతిని సాధించారని ఆయన కొనియాడారు భారత ఖ్యాతిని నలువైపులా విస్తరించారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకొని విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాల మోడల్స్ ను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన వివిధ నమోదు నమూనాలు ప్రదర్శన చేశారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు రవి శంకర్, కె ఎస్ శర్మ, నరసింహులు, కామేశ్వరరావు, మహమ్మద్ బాష, నైముద్దీన్ సర్దార్, ఏ నాగవాణి, వై రేణుక, జీవి సుబ్బయ్య, జక్రియ పర్వీన్ లను ఘనంగా శాలువ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్ఎండి ఫైజుల్లా, రామకృష్ణ, ఇహసాన్, అనిల్, జె నూరల్ అమీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 28, (రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక మోడల్ స్కూల్లో 2025, 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫి తెలిపారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. వీటిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు. ఆదర్శ పాఠశాలలో చేరదలచిన విద్యార్థులు ఈనెల 25 నుంచి మార్చి 31 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసి, బీసీ విద్యార్థులకు రూ 150, ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు రూ 75 రూపాయల ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 2025 ఏప్రిల్ 20న స్థానిక మోడల్ స్కూల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ముందస్తుగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## అనుమతి లేని బయో మందులు విక్రయించరాదు.. :ఏడి ఆంజనేయ

### 3.60 లక్షల విలువైన బయోమందులు సీజ్.

**వెలుగోడు ఫిబ్రవరి 28 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రంలో నీ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆత్మకూరు ఏడి ఆంజనేయ వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ..అనుమతి లేని బయో పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్



చేసి, లైసెన్సులను రద్దు చేస్తామని డీలర్లను హెచ్చరించారు. రికార్డులను, స్టాక్ పాయింట్లను పరిశీలించారు. వీరబ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణం నందు 29 లక్షల విలువైన 114 లీటర్ల అనుమతిలేని బయోమందుల సీ జ్ చేసి విక్రయాలను నిలిపి వేస్తూ చేశారు. అలాగే జై కిసాన్ జువారి ఎరువుల దుకాణం నందు 65 లీటర్లు రూ.63500 విలువగల అనుమతి లేని బయో మందుల విక్రయాలను నిలిపివేశారు. అనుమతించబడిన జి-2,జి-3 పొందిన బయోమందులను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజిత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగవతం

### - డ్వామా పిడి వెంకటసుబ్బయ్య

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 28, (రిపబ్లిక్ న్యూస్):- గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగవతంగా చేయాలని డ్వామా పీడీ వెంకట సుబ్బయ్య ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన బండి ఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు, పార్నపల్లె గ్రామాల్లో జరుగుతున్న పంట కాల్వల పూడిక తీత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకున్నారు. వారికి రోజు వారీగా అందుతున్న వేతనం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకట సుబ్బయ్య

వివరాలు,ఎన్ని గంటల పని చేస్తున్నారని తెలుసుకున్నారు. అలాగే వంద రోజుల పని దినాలు పూర్తిగా వినియోగించులని పీడీ ఉపాధి కూలీలకు సూచించారు. అనంతరం ఎంపీడీవో దస్తగిరి, ఏపివో వసుధ ఈసీ వరద రాజులతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ స్కీం కింద ఇల్ల నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు 90 రోజుల పనిదినాల కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి దైనందిన జీవితం సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి అంశం వీటిపై ముడిపడి ఉందని పీడియాట్రిక్ వైద్యురాలు విజయవాణి, క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష తెలిపారు. సి వి రామన్ సేవలను స్మరించుకుంటూ స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రదర్శనకు స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష, పీడియాట్రిక్ వైద్యురాలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైన్స్ రంగంలో విద్యార్థులకు ఆసక్తి కలిగేలా చేయడం.. కొత్త ప్రయోగాల వైపు వాళ్లను ప్రేరేపించడం. అంతేకాకుండా సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించడం ద్వారా ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయ న్నారు. భౌతికశాస్త్రంలో సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని, అందుకు గుర్తుగా.. రామన్ సేవలను స్మరించుకుంటూ దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారని గుర్తు చేశారు. సైన్సు ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను అతిథులు, తల్లిదండ్రులు సందర్శించి తిలకించారు. కార్యక్రమంలో ఎ జి ఎం రమేశ్ కుమార్, కో ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఇడ్లీ వినియోగదారులు జాగ్రత్త

**: జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం.**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఇడ్లీ వినియోగదారులు తినే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు.
శుక్రవారం ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ ఇడ్లీ అంటే ఇష్టపడని వారు ఉండారని ఇడ్లీ నోట్లో పడకపోతే ఆ రోజంతా ఎలాగో ఉంటుందని భావిస్తున్న వారు కి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల బెంగళూరులో ఆరోగ్యశాఖ అధికారులు జరిపిన అధ్యయనంలో కొన్ని రెస్టారెంట్లు కొన్ని వీధి వ్యాపారులు ఇడ్లీలను తయారు చేసే విధానంలో క్యాన్సర్ కు కారణం అయ్యే ప్రమాదం ఉందని తెలిసిందన్నారు. ఆరోగ్యశాఖలో తీసుకున్న 35 నమూనాలలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని నిర్ధారించింది అన్నారు. ఈ రసాయనాలు వినియోగదారులలో క్యాన్సర్ కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారని తెలిపారు. సాధారణంగా సాంప్రదాయ పద్ధతిలో ఇడ్లీ పిండిని శుభ్రమైన కాటన్ దుస్తులపై వేసి ఆపై ఇడ్లీ పిండిని పెట్టి ఆవిరిలో ఉడికిస్తారని, కానీ చాలా హెటల్లో విధి వ్యాపారస్తులు ఇప్పుడు కాటన్ వస్త్రాలకు బదులుగా ప్లాస్టిక్ షీట్లను ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు. అధిక వేడికి ప్లాస్టిక్ గురైనప్పుడు రసాయనాలను విడుదల చేస్తుందని, ఈ రసాయనాలలో కొన్ని క్యాన్సర్ కారకాలు మారే అవకాశం ఉందని తెలిపినట్లు ఇడ్లీలలో క్యాన్సర్ కారకాలు కనబడ్డాయని అధికారులు భావించారని దీనివల్ల ఎక్కడపడితే అక్కడ ఇడ్లీ తినే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు .కాబట్టి హెటల్ యజమానులు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆయన కోరారు. గతంలో హెటల్ కు వెళ్లే సమయంలో ఇంట్లో నుండి క్యారియర్ లేక బాక్స్ తీసుకొని వెళ్లేవారు అని అందులో ఇడ్లీ చేయించుకోవడం ఇంకో గిన్నెలో సాంబారు వేయించుకునే వారని కాలక్రమమైన వస్తున్న మార్పుల వల్ల ప్లాస్టిక్ కవర్లో సాంబారు వేయించుకోవడం జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూలుకు అదనపు కౌంటర్



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌కు సంబంధించి శుక్రవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం వద్ద జనరద్దీ ఎక్కువగా ఉండటంతో, అధికారులు అప్పటికప్పుడు అదనంగా మరో కౌంటర్ ఏర్పాటు చేశారు. రాత్రి వరకు ట్రేడ్ లైసెన్స్ రుసుములను వసూలు చేశారు. పన్ను వసూలు కేంద్రాన్ని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు పరిశీలించారు.

# ఎన్నికల హామీని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్ : సిపిఎం



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కు అరకొర నిధులు కేటాయించడం తప్ప ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం కోసం ఎటువంటి ప్రతిపాదనలు ఈ బడ్జెట్ లో లేకపోవడం రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం 11,314 కేటాయించడం అంటేనే వ్యవసాయం పట్ల ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ బడ్జెట్లో రాయలసీమలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టుల గురించి గానీ కర్నూలు జిల్లాలో పెండింగ్ ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు గురించి గానీ ఎక్కడా ప్రస్తావన లేకపోవడం గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమేనని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న కర్నూలు జిల్లాకు సాగు, తాగునీరు లేక వలసలు పోతుంటే వలసల నివారణ కోసం ఎటువంటి ప్రతిపాదనలు ఈ బడ్జెట్ లో లేకపోవడం బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. నిరుద్యోగ భృతి గురించి గానీ ఉచితపస్తు ప్రయాణం గురించి గానీ విద్యుత్తు చార్జీల తగ్గింపు గురించి గానీ ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. అమలు కానీ అమరావతి భానుపుచర్ల ప్రాజెక్టు గురించి ప్రస్తావించడం అది రాయలసీమ ప్రజలను మోసం చేయడమేనని ఎండమావులు చూపించి ఇదిగో వస్తుంది నీరు అని చెప్పేసి చెప్పిన పద్ధతుల్లో ప్రభుత్వం యొక్క వ్యవహారం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు భాను చర్ల ప్రాజెక్టుకు 80000 కేటాయించడం కంటే రాయలసీమ ప్రాంతంలో కనీసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయించిన అన్ని సాగునీటి ప్రాజెక్టు పూర్తి అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు అలాంటి పని ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎల్లకాలం రాయలసీమ కర్నూలు జిల్లా ఎడారిగానే ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వం అనుసరించే విధానాలను ప్రజలు కూడా తెలుసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ గురించి బడ్జెట్ ప్రసంగంలో మాట మాత్రం కూడా చెప్పకపోవడం చదువుకున్న యువతీ యువకులను మోసం చేయడమేనని ఆయన తెలిపారు ఐటిరంగం అదిగో వస్తుంది ఇదిగో వస్తుంది దానివల్ల ఉపాధి కలుగుతుందని మభ్యపెట్టే ప్రయత్నం ఈ బడ్జెట్ లో ఉందని ఆయన తెలిపారు.

# గురురాజలో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025






నంద్యాల ఫిబ్రవరి 28( రిపబ్లిక్ న్యూస్) :
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025 ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ కార్యక్రమంలో పాల్గొని భారతరత్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.
ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ఎగ్జిబిషన్ లో సైన్స్, సోషల్ విభాగంలో 450 పైగా ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ లో గ్రావిటీ బ్యాటరీ,చంద్రయాన్, డైజెస్టివ్ సిస్టమ్ , కిచెన్ వేస్టేజ్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, విండ్ మిల్ ,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రొడక్షన్ ఆఫ్ ఎలక్ట్రిక్ ఎనర్జీ ఫ్రమ్ నేచురల్ రిసోర్స్ ,సేవ్ లైఫ్ ఇన్ ఎమర్జెన్సీ,రోడ్ యాక్సిడెంట్ ప్రివెన్షన్, ఫ్లడ్స్ డిటెక్టర్, ఆటోమెటిక్ సెలైన్ లీవర్ ఇండికేటర్, ట్రైన్ క్రాసింగ్, వేస్ట్ ఎకో ఫ్రెండ్లీ న్యాచురల్ ప్రొడక్ట్స్, ట్రైన్ ప్లాట్ఫామ్ క్రాసింగ్ సిస్టం ,విమెన్ ప్రొటెక్షన్ యాక్ట్స్, యాంటి సూసైడ్ ఫ్యాన్, వాటర్ అలారమ్ ఎక్స్టింగుషేర్ ఇలా వివిధ రకాల బాలమేధావులు తమ విజ్ఞాన ప్రతిభాపాటవాలతో తయారుచేసిన మోడల్స్ సమాజానికి ఎంతో దోహదపడతాయని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన అనుభవజ్ఞులైన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సైన్స్ ప్రజ్ఞా పాటవాలు అద్భుతం అని ప్రశంసించారు. శ్రీ గురు రాజ ఇస్రో షాటిలైట్ ఎగ్జిబిట్ మోడల్ వీక్షకులందరినీ ఆకట్టుకోవడం జరిగింది ఈ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినదిఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈరోజు గురురాజ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకి తీయడానికి ఇలాంటివి చాలా ఉపయోగపడతాయని కొత్త కొత్తవి సృష్టించాలన్న ప్రయోగం చేయాలన్న ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా చేయగలరని ఈరోజు ఇక్కడ 450 కి పైగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో వీరు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారుఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న విజ్ఞాన ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే సంకల్పంతో ఈ ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ సైన్స్ ఆవశ్యకతను విద్యార్థులు తెలియజేస్తున్నామన్నారు. నేషనల్ సైన్స్ ఫెయిర్ లో మా విద్యార్థులు సాధించిన విజయాలే దీనికి తార్కానమని విద్యార్థుల విజయాలను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. డాక్టర్ రామకృష్ణా రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ గారు మాట్లాడుతూ గురు రాజా విద్యార్థుల సైన్స్ ఎక్స్పో చాలా అద్భుతంగా నిర్వహించారన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రతి ప్రదర్శనలు, సైంటిఫిక్ మెథడ్స్, ఎన్నో రకాలైన ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులు విజయాలను కొనియాడారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సమాజానికి ఉపయోగపడే కొత్త విషయాలను తయారు చేయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల విజయాలను ప్రశంసించారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాకెట్ ప్రదర్శన..**

గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో లో రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయాన్ స్ఫూర్తితో నిర్వహించిన రాకెట్ ప్రదర్శన అతిథులను ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు

# కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు**
**-పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలి**
**.మురుగు కాలువల్లో తక్షణమే మరమ్మత్తులు**







**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి28 (రిపబ్లిక్ న్యూస్)**
నగర పరిధిలోని కాలనీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం 46వ నరసింహారెడ్డి నగర్‌లో వివిధ కాలనీల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల్లో పూడికతీత పనులు, ధ్వంసమైన మురుగు కాలువలు, కేసి కాలువ వద్ద రక్షణ వలయంలను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేపట్టాలని, వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి వృథాకు ఆస్కారం లేకుండా తక్షణమే పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలని పేర్కొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అంతకన్నా ముందు ఆయన కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అదేవిధంగా నెహ్రూ నగర్, పోస్టర్ కాలనీ, ఎస్టిబిసి గ్రౌండ్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, డిఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక రంగానికి బడ్జెట్ కేటాయించినందుకు సీఎంకు అభినందనలు ..

**-హనుమంతరావు చౌదరి.**





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈరోజు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశం పెట్టిన సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక రంగానికి 469 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి 40 కోట్లు,నిధులు కేటాయించినందుకు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు హనుమంతరావు చౌదరి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టి అందులో కళాకారులకు బడ్జెట్ కేటాయించడం కళాకారులందరికి సంతోషంగా ఉందన్నారు. గత ఐదు ఏళ్ల పాలనలో ఎంతో అన్యాయం జరిగిందని, చింతామణి నాటకం రద్దుచేసి కొన్ని వేల మంది కళాకారులను వీధిపాలు చేసి కళలకు నిదులు కేటాయించకుండా తెలుగు భాషను , కళలను, కళాకారులను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అర్హత లేని వెధవలకి, వెకిలిగా మాట్లాడే వాళ్ళకి అతనికి వత్తాసు పలికే పోచాని మురలి కృష్ణ లాంటి వాళ్ళు, ఇంకా ఎంతో మంది నాయకులు ఇప్పుడు జైల్లో ఉన్నారన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే శిక్ష అనుభవించక తప్పదని, నోరు ఉంది కదా అని ఎట్లయినా తప్పు మాట్లాడితే శిక్ష తప్ప దన్నారు. కీర్తిశేషులు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో కళాకారులకు, కళలకు ఎంతో గౌరవాన్ని ఇచ్చిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కళలకు కళాకారులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తున్నారన్నారు. ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆప్యాయతగా కళాకారులను అక్కున చేర్చు కుంటారని అటువంటి తెలుగుదేశం పార్టీని ప్రతి ఒక్క కళాకారులు గౌరవించాలని అన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి కళల ప్రచారం ద్వార ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రజలకు తెలియజేస్తామని హనుమంతరావు చౌదరి, ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మీ పద్మా చౌదరి తెలియజేశారు.

# బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం,మొండి చెయ్యి.

**ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీలను విస్మరించారు.....**

**బి.గిడ్డయ్య... సిపిఐ జిల్లా కార్యదర్శి.....**



కర్నూలు.ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తయ్యావుల కేశవ్ 3,22,359 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సెక్స్ పథకాలకు కొంత ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ,కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం జిల్లా ప్రజలకు బాధ కలిగించిందని, ఆశ్చర్యానికి గురిచేసిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అన్నారు.చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ లకు నిధులు కేటాయించిన పూర్తి చేస్తామని ఓట్లు వేయించుకున్నారని, అయినప్పటికీ బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం సమంజసం కాదని ఆయన అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం లో కరువు విలయ తాండం చేస్తున్నదని కుటుంబాలు వలస పోయి జీవనం చేస్తున్నారని,జిల్లాకు సాగునీరు,త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధి లేక పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసపోతున్నారని,బడ్జెట్లో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని,సవరణలు చేసి వేదవతి,ఆర్డీఎస్ కుడికాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు

# రమనీయం.. సిద్దేశ్వరుడి రథోత్సవం

**శివ నామస్మరణతో**

**మారు మ్రోగిన ఓంకారం**

**హర.. హర.. మహాదేవ నినాదంతో**

**రథాన్ని ముందుకు కదిలించిన భక్తులు**








**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 28, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని అత్యంత పురాతనమైన శైవ క్షేత్రం ఓంకార క్షేత్రంలో సిద్దేశ్వరుడి రథోత్సవం రమనీయంగా సాగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం సాయంత్రం శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగ జరిగింది. ఆలయ కార్య నిర్వహణాధికారి నాగ ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున రావు స్వామి అమ్మవారిని ప్రత్యేక పూజలు అనంతరం రథం పైకి చేర్చారు. అంతకుముందు రంగురంగుల పూలతో రథాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు. ధూప దీప నైవేద్యాలనంతరం బలిహరణ చేశారు. తర్వాత భక్తులు హరహర మహాదేవ శంభో అంటూ రథాన్ని ముందుకు లాగారు. క్షేత్ర పరిధిలోని ఆలయం చుట్టూ మేల తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తుల శివ నామస్మరణతో రథోత్సవ వేడుకలు వైభవపీతంగా జరిగాయి. ఈ వేడుకల్లో రథం ముందు నంద్యాలలోని ఆర్యవైశ్య మహిళలు కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు

# శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మార్చి నెల రెండవ తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు జరగనున్న గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల ప్రచారం పోస్టర్లను, ఆహ్వాన పత్రికలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా, సభ్యులు శేష ఫణి, భూమా కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా మాట్లాడుతూ మార్చి రెండవ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆలయ రెండవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన ప్రచార వాల్పోస్టర్లను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారని వెల్లడించారు .ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రంగనాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలని వివరించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే ప్రతిరోజు ఉదయం, రాత్రి వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

# ఇస్కాల గ్రామంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి.

**గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు పంపిణీ చేసిన పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు.**



పాములపాడు ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్):-పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నందికొట్కూరు నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు ఎస్ఐ-కే.సురేష్ బాబు మాట్లాడుతూ ఇస్కాల గ్రామ భవనాసి వాగుపైన ఉన్న నందీశ్వర దేవాలయం దగ్గర మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఈ ఎద్దుల పోటీలను పెట్టడం గర్వకారణం అన్నారు. ఈ రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగుడు పందాలలో గెలుపొందిన విజేతలకు ఎస్సై- కే.సురేష్ బాబు, కమిటీ పెద్దలతో కలిసి దాతల సహకారంతో మొదటి బహుమతి-నెమలి. వెంకటరమణారెడ్డి-(వేంపెంట) 40,016/-, రెండవ బహుమతి తిరుపతయ్య (వనపర్తి జిల్లా, ఆరేపల్లి)-30,016/-, మూడో బహుమతి-కే.సుబ్రహ్మణ్యం (కానాల)-20,016/-, నాల్గవ బహుమతి షేక్.మహబూబ్ బాషా (మద్దెం)-15,116/-, ఐదవ బహుమతి-సీ.ఎం.నాగశేషన్న(కోక్కె రంచ)-10,016/-, ఆరో బహుమతి ఎం.లక్ష్మీదేవి (మిట్టకందాల)-5,016/-రూపాయల ప్రకారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ జె.యాగంటి, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపురెడ్డి, ఎర్రగూడూరు హరినాథ్ రెడ్డి, గ్రామ నాయకులు ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి,లింగస్వామి, అభిలాష్ రెడ్డి, తదితర నాయకులు, నందీశ్వరాలయ రైతు సంఘం, ఇస్కాల గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# పారా లీగల్ వాలంటీర్ లకు చట్టాలపై అవగాహన






**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాద్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా న్యాయ సేవా సదన్ నందు పారా లీగల్ వాలెంట్రీస్ కు చట్టాలపై అవగాహన ఇవ్వడం జరిగింది. న్యాయ సేవల సహాయం కోసం మరియు న్యాయ సేవల విస్తృత ప్రచారం కోసం వీరిని ఉపయోగిస్తామని కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. అనంతరం శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ హరినాథ్ పారా లీగల్ వాలంటీర్స్ యొక్క విధులు పై మరియు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ పారా లీగల్ వాలంటీర్స్ న్యాయ సేవలు అవసరం యైన వాళ్లకు న్యాయ సహాయం అందించడం లో తోడ్పాడుతారని తెలిపారు.

# భక్తులతో కిట కిటలాడిన పాణ్ణికేశ్వర దేవాలయం



**పాణ్యం ప్రతినిధి, ఫిబ్రవరి,28,ప్రజా రిపబ్లిక్ న్యూస్:** స్థానికమండలం లోని పాణికేశ్వర స్వామి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు శివనామ స్మరణతో కోలాటాల మధ్య ఆ దేవ దేవుణ్ణి దర్శించుకున్నారు. చెక్క భజనలతో అలరించారు.వేలాది మంది ప్రజలు తరలివచ్చారు.మధ్యాహ్నం అన్నదానం,సాయంత్రం పాయసం తో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవాదాయశాఖ చర్యలు తీసుకున్నారు పాణ్యం పోలీస్ వారు కట్టుదిట్ట మైనా భద్రత చర్యలు తీసుకున్నారు.

# ఏపీలో పింఛను పంపిణీలో కీలక మార్పులు

**%ఉదయం 4, 5 గంటల నుంచి కాకుండా 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ**

**ఉదయం 7 గంటల నుంచి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు**

**ప్రభుత్వ సందేశాన్ని లబ్ధిదారులకు తెలిపేందుకు యాప్‌లో 20 సెకన్ల ఆడియో**




ఏపీలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై ఉదయం 4, 5 గంటల నుంచి కాకుండా 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించింది. దీనివల్ల గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పాటు లబ్ధిదారులకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఉదయం 7 గంటల నుంచి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు చేసింది.అంతేగాక లబ్ధిదారుల ఇళ్ల నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తుంటే ఏ కారణంతో అలా చేయాల్సి వచ్చిందో వెంటనే నమోదు చేసేలా మార్పులు చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ సందేశాన్ని లబ్ధిదారులకు తెలిపేందుకు 20 సెకన్ల ఆడియోను యాప్‌లో ప్లే చేయనున్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసిన వెంటనే అది ప్లే అవుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో దీనిని మొదట మార్చి 1న కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో పైలెట్‌గా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

# యువతలో మూత్రసమస్యలకు ఏఐఎన్‌యూలో సరికొత్త పరిష్కారం

**- ఔట్ పేషెంట్ పద్ధతిలో వెసులుబాటు - సిగ్గుతో బస్సులు కూడా ఎక్కలేని పరిస్థితి**




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్**

ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు మూత్ర సంబంధిత సమస్యలకు ఓ సరికొత్త, అత్యాధునిక, విప్లవాత్మక పరిష్కారం చూపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన 38 ఏళ్ల వ్యక్తి మూత్రవిసర్జనకు చాలా ఇబ్బంది పడుతున్నారు. పదే పదే వెళ్లాల్సి రావడం, అక్కడకు వెళ్లాక సరిగా విసర్జన కాకపోవడం, మళ్లీ బ్లాడర్ నిండుగా ఉన్నట్లు అనిపించడం లాంటి ఇబ్బందులు అతడికి ఉన్నాయి. ఈ పరిస్థితిని ప్రైమరీ బ్లాడర్ నెక్ అబ్‌స్ట్రక్షన్ (పీబీఎన్ఓ) అంటారు. మూత్ర సమస్యలు వేధిస్తున్న 55 ఏళ్లలోపు పురుషుల్లో దాదాపు 33%-%45% మందికిపీ బీఎన్ఓ ఉంటుంది. అలాగే దిగువ మూత్రనాళ లక్షణాలు (ఎల్‌యూటీఎస్) ఉన్నవారికీ పీబీఎన్ఓ ఎక్కువగానే కనిపిస్తుంది. దీని పరిష్కారానికి ఏఐఎన్‌యూ వైద్యులు ఐటీఇండ్ అనే సరికొత్త పరికరాన్ని ఎంచుకున్నారు. ఇది తాత్కాలికంగా అమర్చే చిన్నపాటి పరికరం. దేశంలోనే అతికొద్ది కేంద్రాల్లోనే ఇది అందుబాటులో ఉంది. ఇప్పటివరకు ఎనిమిది పేషెంట్లకు విజయవంతంగా ఈ చికిత్సను ఏ ఐ ఎన్ యు అందించింది.దీని గురించి ఏఐఎన్‌యూకు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ మద్దూరి విజయ్ కుమార్ శర్మ పలు వివరాలు తెలిపారు.

"ఈ పరికరాన్ని మూత్రనాళంలో బ్లాడర్ నెక్ వద్ద అమరుస్తారు. ఏడు రోజుల తర్వాత దాన్ని తీసేస్తారు. ఈ సమయంలో బ్లాడర్ నెక్ వద్ద మూత్రం సులభంగా పోయేందుకు వీలుగా మూడుచోట్ల ఛానల్స్ ఏర్పాటవుతాయి. ఏడు రోజుల తర్వాత ఈ పరికరం తీసేసినా, ఆ ఛానల్స్ అలాగే ఉంటాయి. దాంతో మూత్రవిసర్జన మామూలుగా అవుతూ.. రోగులకు సమస్య ఉన్నట్లే దాదాపుగా తెలియదు. ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే చేస్తారు. ఎక్కడా కణజాలాలు కోయాల్సిన అవసరమే ఉండదు. పైపెచ్చు, సాధారణంగా యూరాలజీ శస్త్రచికిత్సలు చేసినప్పుడు లైంగిక సామర్థ్యం చాలావరకు తగ్గుతుంది గానీ, ఇందులో దానిపై ఎలాంటి ప్రభావం పడదు.



**డాక్టర్ విజయ్‌కుమార్ శర్మ**
**కన్సల్టెంట్ యూరాలజిస్ట్**

పీబీఎన్ఓ సమస్య ఉన్నవారు చాలా ఇబ్బంది పడతారు. సాధారణంగా పురుషులు రోజులో నాలుగైదు సార్లు మూత్రానికి వెళ్తే, ఈ సమస్య ఉన్నవారు ప్రతి గంటకీ వెళ్లాల్సి వస్తుంది. అప్పుడు మూత్రవిసర్జన చేయడానికి ఇబ్బంది పడతారు. పూర్తిగా అయినట్లు అనిపించదు. దాంతో సమావేశాల్లో పాల్గొనాలన్నా, బస్సులు ఎక్కాలన్నా సిగ్గుతో ఇబ్బంది పడతారు. సహజంగా ఉండే సిగ్గు వల్ల వైద్యుల వద్దకూ వెళ్లరు. ఎక్కువసేపు అలా మూత్రం లోపలే ఉండిపోవడంతో కిడ్నీలు కూడా దెబ్బతింటాయి. పశ్చిమగోదావరి కేసులో సమస్యను వెంటనే గుర్తించి, ఐటీఇండ్ పరికరం అమర్చడంతో అతడి సమస్య మొత్తం పరిష్కారమైంది. దీన్ని ఔట్‌పేషెంట్ విభాగంలోనే అమరుస్తారు, అదేరోజు వెళ్లిపోవచ్చు. చిన్నపాటి లోకల్ ఎనస్థీషియా ఇస్తే సరిపోతుంది కాబట్టి హృద్రోగులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికీ ఇబ్బంది ఉండదు. ఇది అమర్చడం వల్ల మచ్చలు, కుట్లు కూడా ఉండవు. ఐటీఇండ్ పరికరం ప్రోస్టేట్‌ను, బ్లాడర్ నెక్‌ను తెరుస్తుంది. దీనివల్ల గ్రంధి పొడవునా ఒక ఛానల్ ఏర్పడుతుంది. తర్వాత ఐదు నుంచి ఏడు రోజుల్లో మొత్తం బ్లాక్ అయిన ప్రాంతాన్ని ఇది తెరుస్తుంది. దీనివల్ల లైంగిక సామర్థ్యం తగ్గడం అనే దుష్ప్రభావం ఉండదు. సంప్రదాయ చికిత్సల్లో ప్రోస్టేట్‌ను కొంత తొలగిస్తాం. అందువల్ల వీర్యస?లనం సామర్థ్యం పోవచ్చు. ఐటీఇండ్‌లో కోతలే ఉండవు కాబట్టి, లైంగిక సామర్థ్యం యథాతథంగా ఉంటుంది" అని డాక్టర్ విజయ్‌కుమార్ శర్మ వివరించారు.

## జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి

**కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించండి**

**గడువులోపు పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**







**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28(రిపబ్లిక్ న్యూస్)** పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు..త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు.. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు.. అదేవిధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..

నియోజక వర్గానికి ఒక MSME పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు.. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి కారణాలు ఏంటి అని చర్చించాలని సూచించారు..అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కూడా దరఖాస్తులు పెండింగ్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..MSME సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లో వెనుకబడిన మండలాలకు పరిశ్రమల శాఖ అధికారులు వెళ్లి, సర్వే పూర్తి చేసేలా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జిఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు..సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..%మీవీజు% ల ఏర్పాటుపై అవగాహనా సదస్సులను నిర్వహించి, అన్ని శాఖల అధికారులను ఈ సదస్సులకు ఆహ్వానించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.

**రూ.1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్ లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 8 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 77,16,239/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ క్రింద 6 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,61,078/-, వడ్డీ రాయితీ రీయింబర్స్మెంట్ క్రింద 2 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,11,846/- లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కి సంబంధించి రూ.86,63,428/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించి న... కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్.

**మార్చి 1న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గారు మంత్రాలయం రాక**





**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 28:-( రిపబ్లిక్ న్యూస్)** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వస్తుండటంతో కర్నూల్ జిల్లా ఎస్పీ శ్విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంగణం, గెస్ట్ హౌస్, ఆలయ ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు.మంత్రి నారా లోకేశ్ పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ గ తో పాటు మంత్రాలయం తెదేపా నాయకుడు రాఘవేంద్రరెడ్డి, ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, మంత్రాలయం సీఐ రామా%శీ%జులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అందించిన చంద్రబాబుకు ధన్యవాదాలు

**: మంత్రి టీజీ భరత్**



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్) అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రీయల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా



కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 (రిపబ్లిక్ న్యూస్):కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు .పట్టుబడిన మొత్తం 8 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు %జీఖీజవీ% కోర్టులో హాజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు . డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ నలుగురి కి ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ నలుగురి కి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

## మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు

**ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

**పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ ఉండాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**








**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 28:-( రిపబ్లిక్ న్యూస్)** మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..చీఫ్ సూపరింటెండెంట్ లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.. గత 3 సంవత్సరాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. స్టోరేజ్ పాయింట్ లను కూడా ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. స్టోరేజ్ పాయింట్ వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్ లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు , పేపర్ కోడ్, మీడియం లను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు.. ఎగ్జామినేషన్ సెంటర్ లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు..జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచ్ లను పరీక్ష కేంద్రాల లోపలికి తీసుకొని రాకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు... ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్ సౌకర్యాలు ఉన్నాయా? లేదా? ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు..మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. వాల్ లేని హైస్కూళ్ల కు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు..కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డిఈవో లు, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు..

## సూపర్ సిక్స్ పథకాలలకు పంగనామాలు

**ఇతర హామీలకు ఎగనామం -బ్జడెట్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**

**అమరావతి,ఫిబ్రవరి 28వ రిపబ్లిక్ న్యూస్:** కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు.

రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్ఞం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

# మహానందం...

- పెళ్ళిపెద్దలైన బ్రహ్మానందీశ్వర దంపతులతో కలిసి విహరించిన మహానందీశ్వర దంపతులు

# మహానందీశుడి రథోత్సవం



- మహానందీశ్వర దంపతులకు రాత్రి పుష్ప శయనోత్సవం
- కనువిందు చేసిన కర్ణాటక కళాకారుల ప్రదర్శనలు
- రథం వద్ద ప్రత్యేక పూజలు చేసిన పండితులు, అర్చకులు





**మహానంది,**
**ఫిబ్రవరి 28, (రిపబ్లిక్ న్యూస్)**

నల్లమలలో కొలువైన మహానందీశ్వర స్వామి రథోత్సవం మహా(ఆ)నందంగా సాగింది. పెళ్ళిపెద్దలైన శ్రీ బ్రహ్మానందీశ్వర దంపతులతో కలిసి రథంలో కొలువైన మహానందీశ్వర దంపతులు వేలాది మంది భక్తజనం మధ్య ఆలయ మాడవీధుల్లో విహరించారు. అశేష భక్తజనం మధ్య రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. నంద్యాల న్యాయమూర్తులు రాధా రాణి, వాసు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ రామాంజనేయులు, మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ ఎరమల మధు, రథాన్ని లాగి ప్రారంభించగా వేలాదిమంది రథం లాగుతూ ఓం నమఃశివాయ అంటూ ప్రణమిల్లారు. రథోత్సవం ప్రారంభం నుంచి మండపం చేరే వరకు భక్త జనం భక్తిశ్రద్ధలతో రథోత్సవంలో పాల్గొన్నారు. ప్రారంభం నుండి రథం రథ మండపం చేరే వరకు శివ నామ స్మరణ చేస్తూ భక్తులు ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లు చేపట్టారు.



**రథం వద్ద ప్రత్యేక పూజలు:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందిలో రథోత్సవానికి ముందు సంప్రదాయంగా రథం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, పండితులు, ఋత్వికులు ఉదయం నుంచి రథానికి ప్రత్యేక పూజల్లో భాగంగా హెూమం, కూష్మాండ బలి, వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు. పలు ప్రాంతాల భక్తులు రథం వద్ద నిర్వహించిన పూజలను వీక్షించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

**మహానందీశ్వర దంపతులకు పుష్ప శయనోత్సవం:**

మహానందిలో రథోత్సవం అనంతరం మహానందీశ్వర దంపతులకు శుక్రవారం రాత్రి పుష్ప శయనోత్సవం పూజలు వైభవంగా జరిగాయి. స్థానిక అలంకార మండపంలో వేద పండితులు రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో అర్చకులు, పండితులు ముందుగా స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజలను వేదమంత్రాలతో నిర్వహించారు. సూపరింటెండెంట్లు శశిధర్ రెడ్డి, దేవిక పాల్గొన్నారు.

**కనువిందు చేసిన కర్ణాటక కళాకారుల ప్రదర్శనలు:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డోలు, తాళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వివిధ రకాల ప్రదర్శన భంగిమలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి. రథోత్సవం వేడుకల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పూజా కార్యక్రమాల్లో ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, దేవిక, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీశైలం చిన్నా, మహానంది శ్రీనివాసులు, సిబ్బంది నాగమల్లయ్య, లక్ష్మయ్య, నీలకంఠ రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం:**

మహాశివరాత్రి ఉత్సవాలు అందరి సహకారంతో విజయవంతం అయ్యాయని ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి అన్నారు. రథోత్సవం అనంతరం నంద్యాల ఏఎస్పీ జావళి ఆల్ఫోన్స్, సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, పలువురు సీఐలు, ఎస్ఐలను సన్మానించి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.







printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com